



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUSDAY 04TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 214 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 04 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 214 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు మార్చాలి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

హైదరాబాద్,నవంబర్3 పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల

➤ 2వ పేజిలో..

## రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్ఎల్‌బిసి పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన



నాగర్‌కర్నూల్,నవంబర్3 అక్షరం న్యూస్)

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిప్లలెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి

➤ మిగతా 2వ పేజిలో..

## రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

# ప్రమాదంలో 10మంది దుర్మరణం

### తాగి ట్రక్ నడిపిన డ్రైవర్

**జయపుర,నవంబర్3**(అక్షరం న్యూస్)

వరుస రోడ్డు ప్రమాదాలతో దేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెండు రోజుల వ్యవధిలో దేశ వ్యాప్తంగా మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆదివారం రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఓ టెంపో కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో 18 మంది చనిపోయారు. సోమవారం తెలంగాణ రంగారెడ్డి జిల్లాలో బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో 20మంది మృతిచెందగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ రెండు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం సంచలనం సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ ట్రక్ డ్రైవర్ తాగిన మత్తులో బీభత్సం సృష్టించాడు. ట్రక్కుతో ఆగి ఉన్న వాహనాలను

➤ మిగతా 2వ పేజిలో..

## భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

- వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
- బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
- ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ



న్యూఢిల్లీ, నవంబరు3 అక్షరం న్యూస్)

ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్‌కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్‌లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నానన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని

➤ మిగతా 2వ పేజిలో..

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..



# 20మంది మృతి

- ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
- పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రంగారెడ్డి,నవంబర్3అక్షరం న్యూస్)

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వా సుపత్రిలో పోస్టు మార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు

➤ మిగతా 8వ పేజిలో..

## టిప్పర్ వేగమే కొంప ముంచింది

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ తప్పిదం లేదు
- ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఆర్టీసి

హైదరాబాద్,నవంబరు3అక్షరం న్యూస్)

చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటనపై ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలిందని చెప్పింది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని,

➤ మిగతా 2వ పేజిలో..



## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,నవంబరు3** (అక్షరం న్యూస్)

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల

➤ మిగతా 2వ పేజిలో..



## తాండూర్ కు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు దుర్మరణం

➤ మిగతా 2వ పేజిలో..

## బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం

### అర్ధరాత్రి కారును ఢీకొన్న లారీ: నలుగురు మృతి

బాపట్ల,నవంబర్3 బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. మృతులను కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మి (60), గాదిరాజు పుష్పవతి (60), ముదుచారి శ్రీనివాసరాజు (54)గా గుర్తించారు.

➤ మిగతా 2వ పేజిలో..

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..20మంది మృతి

**మొదటిపేజీ తరువాయి...**

ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## తాండూర్ కు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు దుర్మరణం



"రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో అంతులేని విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సహా మొత్తం నలుగురు యువతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త తెలియడంతో తాండూరు పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

తాండూరులోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుమార్తెలు తనూష, సాయి ప్రియ, నందిని ఈ ప్రమాదంలో మృతిచెందారు. ఈ ముగ్గురూ హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో స్థిరపడతారనుకున్న కుమార్తెలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. గత నెల 17న జరిగిన ఓ వివాహ వేడుకలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ అక్కాచెల్లెళ్లు, ఇప్పుడు ఒకేసారి మృత్యువాత పడటాన్ని బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## టిప్పర్ వేగమే కొంప ముంచింది

**మొదటిపేజీ తరువాయి...**

ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్ డ్రైవర్ కారణం కాదని స్పష్టం చేసింది. బస్ పూర్తి ఫిట్‌నెస్‌తోనే ఉందని.. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్లు తేలిందని చెప్పింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లుగా సంస్థ పేర్కొంది. సోమవారం తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ ఎక్స్‌ప్రెస్ బస్‌ను ఇందిరానగర్ సమీపంలో కంకర లోడ్‌తో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టిన విషయం తెలిసిందే. దాంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. టిప్పర్ లారీ ఢీకొట్టడం బస్‌పై ఒరిగిపోవడంతో అందులో ఉన్న కంకర అంతా బస్‌లో ఉన్న ప్రయాణికులపై పడిపోయింది. దాంతో ఎక్కువ మంది ప్రయాణికులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో బస్ డ్రైవర్ దస్తగిరి సైతం ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్, ఆపరేషన్స్ ఇన్‌చార్జి ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత, ఇతర సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వివరించింది. గాయపడిన 25 మందికి మెరుగైన చికిత్స అందించాలని అధికార బృందం, అక్కడి డాక్టర్లను కోరిందని చెప్పింది. చనిపోయిన 19 మందిలో 5 గురు మహిళలు, 14 మంది పురుషుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించడం జరిగిందని చెప్పింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు, ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపింది. గాయపడిన వారికి రూ.2 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం ప్రకటించిందని.. అలాగే, వాహనం ఇన్సురెన్స్ పాలసీ ద్వారా బాధితులకు తగిన మొత్తంలో పరిహారం చెల్లించడం చెప్పింది. ఈ దురదృష్టకర సంఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆర్టీసీ ఆకాంక్షించింది.

## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

**మొదటిపేజీ తరువాయి...**

స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్‌ఎల్‌బిసి పడావు

**మొదటిపేజీ తరువాయి...**

ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్
అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

## ప్రమాదంలో 10మంది దుర్మరణం

**మొదటిపేజీ తరువాయి...**

ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రమాదం జరిగిన లోహమండి రోడ్‌లోని ఓ షాపులో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీ వీడియోలో భీకర దృశ్యాలు ఉన్నాయి. ఆ ట్రక్ అడ్డం వచ్చిన వాహనాన్ని వాయు వేగంతో ఢీకొట్టుకుంటూ వెళ్లి పలువురి ప్రాణాలు తీసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఓ దారుణమైన విషయం బయటపడింది. ట్రక్ అదుపు తప్పిన తర్వాత ఆ డ్రైవర్ అర కిలోమీటర్ వరకు బ్రేకులు వెయ్యలేదు. అడ్డం వచ్చిన వాహనాలను ఢీకొట్టుకుంటూనే వెళ్లిపోయాడు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని విచారిస్తున్నారు.

## బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం

➤ **మొదటి పేజీ తరువాయి**

ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 13, 11 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురు గాయపడ్డారు. ప్రస్తుతం వాళ్లకు ప్రాణాపాయం తప్పినట్లు డాక్టర్లు చెప్పారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కుమారుడి సంగీత్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పత్తి కొనుగోళ్లలో సిసిఐ నిబంధనలు మార్చాలి

**మొదటిపేజీ తరువాయి...**

వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

**మొదటిపేజీ తరువాయి...**

సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తున్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినందుకు ఇస్రోను అభినందిం చారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్‌రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు. 'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం అంటూ శాస్త్రవేత్తలను ఉద్దేశించి అన్నారు. ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు. ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి-అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్‌లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్‌లో ÷ఇఓ విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

# బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి

**బంధువులకు శవాలు అప్పగింత**

రంగారెడ్డి,నవంబరు3 రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బందువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, విద్యార్థి అఖిల మృతదేహాలని తాండూరుకు పంపించారు. అలాగే, కల్పన, గుణమ్మ మృతదేహాలు హైదరాబాద్ బోరబండకు.. తారిబాయి మృతదేహం గంగారం తండాకు తరలించారు.

# మీసేవ నిర్వాహకులతో తహసిల్దార్ సమీక్ష



**ఓదెల/, పెద్దపల్లి నవంబర్ 30 అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని మీసేవ నిర్వాహకులు వినియోగదారుల వద్ద నుండి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ హెచ్చరించారు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ మండలంలోని మీసేవ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రాలకు వచ్చే వినియోగదారులతో మర్యాదగా మాట్లాడాలని ప్రభుత్వం రూపొందించిన ధ్రువ పత్రములకు సంబంధించి ప్రతి కేంద్రంలో చార్జీల పట్టిక ఏర్పాటు చేయాలని ఏలాంటి లోటుపాట్లకు తావు లేకుండా వినియోగదారులకు సేవలు అందించాలని ఈ సందర్భంగా తహసిల్దార్ మీసేవ నిర్వాహకులకు వివరించారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మీసేవ నిర్వాహకులు పనిచేయాలని ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని మీసేవ నిర్వాహకులకు సూచించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 03 (అక్షరం న్యూస్ )**

ఓదెల మండలం మడక గ్రామంలో పిట్టల మహేష్ తండ్రి వెంకటేష్ 23 సంవత్సరాలు కులం ముదిరాజ్ గ్రామం సీతంపేట ,మండలం ఇల్లంతకుంట, జిల్లా కరీంనగర్ ప్రస్తుతం మడక గ్రామంలో మహేష్ తన తండ్రితో పాటు వ్యవసాయము తో పాటు కూలి పనులు చేసేవాడు అధిక బరువు లు లేపడం వలన అప్పుడప్పుడు కడుపునొప్పి వస్తుందని బాధపడేవాడు కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది నిన్న రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ఏదో పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి చనిపోయినాడు అని చెప్పినారని మృతుని తండ్రి పిట్టల వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పొత్కపల్లి పోలీసులు తెలిపినారు

# చెరువులో పడి 72 ఏళ్ల వృద్ధుడు మృతి



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 03(అక్షరం న్యూస్)**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల మడక గ్రామానికి చెందిన ఆవుల పెద్దరాజయ్య వయసు 72 సంవత్సరాలు చెరువు కట్ట పై బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాస్తు చెరువులో పడి మృతి చెందాడని మృతుడి కుమారుడు ఆవుల కొమురయ్య ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దికొండ రమేష్ చెప్పారు

# పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలి ఎమ్మెల్యే



**ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 03 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావుకు పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు రేగుల తిరుపతి ముదిరాజు,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ లు సామ ఢిల్లీ శంకర్, కుంచం మల్లయ్య. బైరి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 03 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూరు, గోపరపల్లి గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించినారు సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా సింగిల్ విండో అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులకు అండగా ఉంటుందని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తారని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు.

ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సంక్షేమం కోసం ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు అనంతరం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పెద్దమ్మతల్లికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు సంఘం అధ్యక్షులు కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి నాయకులు సామ ఢిల్లీ శంకర్ , కుంచం మల్లయ్య,గుండేటి మధు, నీర్ల శ్రీనివాస్ , బైరి రవి, సిరిసేట్టి రాహుల్, రెడ్డి రజినీకాంత్,అమ్ముల బిక్షపతి, కంకణాల భాస్కర్ రెడ్డి, మధ్యల నరసయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు జంగా కొమురయ్య, శ్రవణ్, సీఈఓ అంజిరెడ్డి ,ఏపిఎం సంపత్, ప్రజా ప్రతినిధులు సింగిల్ విండో డైరెక్టర్లు ఆలయ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖశాంతులతో జీవించాలి అజ్మీర్‌లో నయీామ్ ఖురేషి ప్రార్ధనలు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/3 నవంబర్/ అక్షరం న్యూస్–:**

ఖమ్మంకు చెందిన ప్రముఖ వ్యాపారులు డా. షేక్ ఖలీల్, డా. షేక్ ఖాదర్, షేక్ వసీం, ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గా లో ఆదివారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీామ్ ఖురేషిపాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో విరజిల్లాలని నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఖాజా గరీబ్ నవాజ్ దర్గా దర్శింకోవడం సంతోష దయాకమని వెయ్యి మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేసిన డా. ఖలీల్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కారిక్రమంలో షైక్ రహ్మతుల్లాహి, రోహన్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని కి వినతి పత్రం అందచేత**

**విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనీ ఎమ్మెల్యే కూనంనేని నీ కోరిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.**

**8500 కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి :వరక అజిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నవంబర్ 03 అక్షరం న్యూస్**

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనీ కొత్తగూడెం నియోజికవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ గత నాలుగేళ్లగా పెండింగ్ లో ఉన్న 8500 రూపాయల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే కూనంనేనినీ కోరినట్లు తలిపారు. ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలల్లో 8500 కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం అని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదని, మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు రోడ్లు ఎక్కుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని అజిత్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలవిడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్ ,నాయకులు ఉమ మహేశ్వరరావు, కళ్యాణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వై.వెంకటేశ్వర్లు ఎన్నిక

**లక్ష్యరూపకల్పనలో సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలీ వై. వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.03/ అక్షరం న్యూస్**

తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో టీజీ జెన్కోఅధ్యక్షుడిగా రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదగిరి గుట్ట లోని తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో వై. వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా, జనరల్ సెక్రటరీ గా ఎస్.సీతారామిరెడ్డి ఏడీఈ 5,6 దశలు, ట్రెజరర్ గా ఎస్.ఎస్ రామచందర్ రావు ఏడీఈ 5,6 దశలు, వైస్ ప్రెసిడెంట్ గా ఎ. నాగ శ్రీనివాస్ రావు ఏడీఈ బీటీపీఎస్, అసిస్టెంట్ సెక్రటరీలుగా రమేష్, కే.ఎల్.ఎన్.చారి, జెయింట్ సెక్రటరీలుగా దామోదర చారి, బ్రహ్మయ్య, లక్ష్మణ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా నరేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. అలాగే సెంట్రల్ బాడీ సీఈసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. సురేంద్ర చారి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వై .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవీ బాధ్యతలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. లక్ష్యరూపకల్పనలో డిప్లొమా అసోసియేషన్ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. డిప్లొమా అసోసియేషన్ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిన రామగుండం ఎన్టీపీసీ.. అక్టోబర్లో 41 శాతం పిఎల్ఎఫ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో అక్టోబర్ నెలలో విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. 2600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్లో గత నెలలో కేవలం 808.69 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే నమోదు కాగా, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పి ఎల్ ఎఫ) కేవలం 41.8 శాతంకే పరిమితమైంది.పవర్ డిమాండ్ తగ్గడం, పలు యూనిట్లలో తక్కువ లోడుతో నడపడం, కొంతకాలం కొన్ని యూనిట్లు పూర్తిగా మూసివేయడం వంటి కారణాలతో ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితమైంది. సాధారణంగా అధిక పి ఎల్ ఫ్ తో నడిచే రామగుండం థర్మల్ ప్లాంట్లో ఇంత తక్కువ స్థాయి ఉత్పత్తి నమోదు కావడం ఇదే మొదటిసారి. .ఇక సంవత్సరాంతర గణాంకాల ప్రకారం వార్షిక పి ఎల్ ఫ్ 58.20 శాతంగా నమోదైంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల ఈ పి ఎల్ ఎఫ కూడా పడిపోయిందని తెలుస్తోంది. విద్యుత్ వినియోగం తగ్గిన సందర్భంలో ప్లాంట్ ఉత్పత్తి తగ్గడం పరిశ్రమ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది.రాబోయే నెలల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున యూనిట్లను పూర్తి సామర్థ్యంతో నడిపే చర్యలు చేపట్టుతున్నట్టు తెలిసింది. ఈ మేరకు సోమవారం అన్ని యూనిట్లు విద్యుత్పత్తి చేస్తున్నాయి. ఏడవ యూనిట్లో బుధవారం పవర్ జనరేషన్ ప్రారంభమైంది.

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సన్మానించిన భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు

**పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ భవనాన్ని స్వాధీనం చేసుకోవడం పట్ల హర్షణీయం**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్ :**

పినపాక నియోజకవర్గం గత పాలనలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు. ఆక్రమించుకొని బిఆర్ఎస్ భవనంగా చలామణి చేస్తున్న తరుణంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నిన్న కాంగ్రెస్ పార్టీ భవనాన్ని స్వాధీనం చేసుకోవడం పట్ల మరియు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి మరియు పినపాక నియోజకవర్గ అన్ని మండల అధ్యక్షులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు యూత్ తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరాల సుధీర్ కుమార్ జిల్లా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ పినపాక కాంగ్రెస్ ముఖ్య నాయకులు భజన ప్రసాద్ పినపాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నాయకులు యన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ అజ్మీర సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**భద్రాచలం సబ్ కలెక్టర్ కి , ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్ :**





రాష్ట్ర బీసీ సాధన సమితి పిలుపులో భాగంగా ఈరోజు భద్రాచలంలో బిసి ఎస్సీ ఎస్టీ సంఘముల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ వారు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక సబ్ కలెక్టర్ కి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాలు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరావు ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి సహాయ కార్యదర్శి మేకల మల్లు బాబు యాదవ్ సహాకోశాధికారి కోపనాతి శాంతారావు పద్మశాలి సంగంఅధ్యక్షులు అను మల్ల గంగాధర్ గాళ్ల తెలకుల సంఘం అధ్యక్షులుకొమ్మనాపల్లి ఆదినారాయణ దేవాంగుల సంఘం అధ్యక్షులు ఏ కుల రామచంద్ర రావు ఎస్సీ సంఘం నుండి ముద్దా పిచ్చయ్య కోటా కిషోర్ , బో క్క రాంబాబు మరియు దాసరి శేఖర్ ఆదివాసి సంఘం నుండి రవ్వ భద్రమ్మ పూ నే మ్ ప్రదీప్ కుమార్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తహసిల్దార్ కి వినతి.



**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్ /.**

బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఓదెల మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పెద్దపల్లి కమిటీ పక్షాన బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కన్వీనర్ జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంజి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లోపొందుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ శేఖర్ బాబు, డిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్,కాల్వ శ్రీరాంపూర్ మండల బీసీ, ఎస్సీ , ఎస్టీ కన్వీనర్ జక్కె విష్ణు వర్ధన్ గౌడ్ , శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# చిర్రాజు గిరిజన మహిళా ఇసుక సొసైటీ సమస్యలను పరిష్కరించాలి




**బైలాకు విరుద్ధంగా ఉన్న సభ్యులను తొలగించాలి.**
**చీమలపాడు ఇసుక నూతన కమిటీని ఎన్నుకోవాలి,**
**కొయ్యూరు గ్రామ సభ్యుల నుండి మాకు రక్షణ కల్పించాలి.**
**ఓ మాజీ మండల ప్రజా ప్రతినిధి ఆగడాలను అరికట్టాలి.**
**ఐ టి డి ఎ ఆఫీస్ ముందు సొసైటీ సభ్యులు ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ధర్నా.**
**సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన పీవో.**
**సిపిఐఎంల్ మాసలైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కమిటీ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్ :**

శివప్రశాంత్ మాట్లాడుతూ. చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ లో చిర్రాజుల గిరిజన మహిళా సొసైటీ ఏర్పాటు చేసుకొని గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో ఆశగా ఇసుక ర్యాంపుని మొదలు పెట్టాలని సభ్యులు చూసినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు గిరిజన సొసైటీని మొత్తం వాళ్ళ చేతిలోకి తీసుకొని సొసైటీ సభ్యుల్ని మోసం చేస్తూ సంవత్సర కాలం నుండి ఇసుక ర్యాంపు ని నడవనీయకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని వారన్నారు. చేనుపాడు ఇసుక ర్యాంపు అనేక సందర్భాల్లో వివాదాలకి గురవుతున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు మండల డివిజన్ ఉన్నత అధికారులు ఏమి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని వారు అన్నారు. సొసైటీని ఇసుకరామ్ పనిలో ఉన్న గ్రామాలకి సంబంధించిన సభ్యుల్ని చేర్చి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఇసుక ర్యాంపుని మొదలుపెట్టాలని వారు అన్నారు. ఈరోజు ఐటిడిఏ ఆఫీస్ ముందు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం పిఓ కీ వినతిపత్రం అందజేశారు, పిఓ సానుకూలంగా స్పందించి ఈ సమస్యని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులు కొంతమంది ప్రజాప్రతినిధులు ఇసుకరాంపు పట్ల ఇబ్బందులకు గురిచేస్తే రానున్న రోజుల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయన్న, చర్ల మండల కార్యదర్శి పాలెం చొక్కాయ్య, మండల కమిటీ సభ్యులు పాలెం నాగరాజు, పరిష్క రాజు కనితి రాజు కల్లూరు కృష్ణ ఇరప నాగేంద్ర ఎలగల రాజు ఇరుప సామ్రాజ్యం ఎలగల విజయలక్ష్మి వెలగల శాంతకుమారి వీరప్ప రాజేశ్వరి కాక పార్వతి సబ్కా వెంకటరమణ బొకే సత్యవతి కనితి సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో అధ్యక్షులు బంధుకి ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 3 /అక్షరం న్యూస్ :**

పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కు 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అర్చక స్వాములు కండువా కప్పి ఆశీర్వదించారు. అనంతరం అల్ పెన్షనర్స్ కార్యాలయంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కేకు కత్తిరించారు, నాయకులు, పెద్దలు ,పెన్షనర్లు, పెద్ద ఎత్తున హాజరై పూలదండలు వేసి శాలువలు కప్పి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎం రాం బ్రహ్మచారి , మాదిరెడ్డి రామ్మోహనరావు, డి సుబ్బరాజు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, రాజబాబు, సుబ్బయ్య చౌదరి, టి శివప్రసాద్ లు శాలువలతో ఉచిత రీతిన సత్కరించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమ సమావేశంలో బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పెన్షనర్స్ కార్యాలయంలో నాకు మీరు ఎంతో అనురాగంతో, ఆప్యాయతతో నన్ను సన్మానించిన మరియు ఈ సమావేశానికి హాజరై నన్ను దీవించినటువంటి పెద్దలకు నాయకులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు మన ఈ కార్యాలయం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే అందులో భాగంగాసన్మానాలు వేడుకలు జరుపుకోవటమే కాక మన సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు మన రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు కదిలి పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.మీరు నాకిచ్చినటువంటి ఈ పదవికి సార్థకత తీసుకువస్తానన్నారు. నాకు మీరు జరిపిన ఈ సన్మానానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం వి ఎస్ నారాయణ. శ్రీటి. ముత్తయ్య . రెడ్డి. ఐటీసీ నాయకులు అజయ్. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. డి వెంకటేశ్వర్లు. మురళి కృష్ణ. టి శివప్రసాద్, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. బద్రీనాథ్, యాట కాని సత్యనారాయణ, బి రాజు, బంధు నరసింహారావు, చుక్కా రాంబాబు. వి రాంబాబు. కృష్ణ .దుర్గాప్రసాద్, టీ దాసు, ఐ వి వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం

**విద్యార్థులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం. -నేడు ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ చేసిన కాలేజీ యజమాన్యాలు విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం ఎస్ఎఫ్ఐ.-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్ :**



ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకీ విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్.గత ఆరేళ్ల కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 2023-2024 విద్యా సంవత్సరం 2100కోట్లు గాను 2024-2025 సంవత్సరం గాను 2100 కోట్లు 2025-2026 విద్య సంవత్సరం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులు.అలాగే గత ప్రభుత్వం హయాంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నవి మొత్తం బకాయిలు 10,500 కోట్లు ఉన్నవి.300 కోట్లు దసరాకి 900 కోట్లు దీపావళికి 300 కోట్లు నవంబర్ నెలలో ఇస్తామని చెప్పారు. మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. 300 కోట్ల చెల్లించారు మిగతా బకాయలు చెల్లించలేదు ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు ప్రభుత్వం కళాశాలలో హాస్టల్స్ ఫీజులు కూడా వారే చెల్లిస్తున్నారు ఇంకోపక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారు ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్తున్నారు. కావున ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధపడతామని హెచ్చరిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని విద్యార్థుల బాగోగులు చూసుకోవాల్సిన ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవట్లేదని విద్యార్థుల సమస్యలు తీర్చట్లేదు ఇంత దుర్మార్గమైన పరిస్థితి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హయంలోనే చూస్తున్న.ఈ కార్యక్రమంలో సాత్విక్, విజయ్ కుమార్, తేజ, వరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# జియం కార్యాలయం ఆవరణలో పెన్షనర్ లైవ్ సర్టిఫికెట్ అవగాహన కొరకు రెండు రోజుల శిబిరం ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఆర్జీ.1 జియం కార్యాలయం లో సోమవారం పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ కొరకు రెండు రోజుల శిభిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సి.యం.పి.యఫ్ కమిషనర్ పచౌరి, అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ హాజరై పెన్షన్ గురించి వివిధ అంశాల మీదా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భముగా ఆర్జీ.1 జియం తెలియజేస్తూ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనర్స్ ఇంతకు ముందు లైవ్ సర్టిఫికెట్ ని ప్రతి సంవత్సరం సమర్పించాలి దీనిని మరింతగా సులభతరం చేయాలని ఉద్దేశంతోనే అటు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వం సి.యం.పి.యఫ్ ఆర్గనైజేషన్ ఆర్జీ.1 ఏరియా ఈ రెండు సంయుక్తంగా కలిసి ఈ పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ ని పెట్టడం జరిగింది. ఇట్టి క్యాంపు ఆర్జీ.1 ఏరియా జియం ఆఫీస్ లో రెండు రోజులపాటు ఉంటుంది ఇందులో భాగంగా రిటైర్ అయిన వాళ్ళకు ఇబ్బంది కాకూడదు అనే ఉద్దేశంతో లైవ్ సర్టిఫికెట్ అనేది మొబైల్ ద్వారా ఓమంగ్ అనే మొబైల్ యాప్ ద్వారా చేసుకొనుటకు అవకశం కలదు ఇది కొందరికి చేసుకోలేని వాళ్ళు చదువులేని వారి కోసం ఇక్కడ ప్రత్యేకంగా సి.యం.పి.యఫ్ పెట్టడం జరిగింది. దిని తరువాత కూడా ఇంకొక్క పదిహేను రోజులపాటు దీనిని కొనసాగిస్తాం. అని జియం గారు తెలిపారు. అర్జీ.1 ఏరియా సంబంధించిన వాళ్ళు కానీ ఎవరైనా రిటైర్ అయిన వాళ్ళు ఇక్కడ అర్జీ.1 జియం ఆఫీస్ కి వచ్చి ఇక్కడ హెల్ప్ డెస్క్ నందు డిజిటల్ లైవ్ సెర్టిఫికేట్ అని తెలిపారు. రిటైర్ అయిన వాళ్ళని ఈ సదావకాశం సద్వేదేనియోగించుకోవాలని ఈ రెండు రోజులు కాక మరొక్క 15 రోజుల పాటు ఈ సదావకాశాన్ని కొనసాగింపు చేయాలనీ రిటైర్ అయిన వాళ్ళు అందరు ఇక్కడికి వచ్చేసి వారు ఈ యొక్క సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని జియం గారు కోరారు. ఈ కార్యక్రమంలో సి.యం.పి.యఫ్ కమిషనర్ పచౌరి. అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ అధికారులు శివ నారాయణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, వీరా రెడ్డి, పించనర్స్ రిటైర్ అయిన అసోసియేషన్ వివి చారి తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 03:**



మోంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలో రైతులు వేసిన వరి, పత్తి పంట చేతికి అందినట్టే అంది పంట నీటిపాలై రైతులకు తీరని నష్టం చేకూర్చింది. సోమవారం మండలకేంద్రంలోని వరి పంటల ను ఓబిసి మోర్చా జిల్లా అధ్య క్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్, మండలం బిజెపి నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... తుఫాన్ ప్రభావంతో రైతుల పంట నష్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమే కారణమని అయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేసి ఉంటే రైతుకు నష్టం జరిగి ఉండేది కాదని అయన పేర్కొన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతాంగాన్ని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవి ధంగా భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి తహసీల్దార్ కార్యాల యం కూత వేటు దూరంలో గల వరంగల్ –హైదరాబాద్ జాతీయ రహదారికి వెల్ది వాగు నుండి వచ్చే వరద తాకిడికి జాతీయ రహదారి కోతకు గురయ్యే ప్రమాదం ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. కనుక ఇక్కడ హై లెవెల్ వంతెనను నిర్మించాలని అయన డిమాండ్ చేసారు. ఇట్టి పరిశీలనలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు యాదవ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొల్ల అఖిల్, పిఎసిఎస్ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు, బిజెపి సీనియర్ నాయకులు వల్లాల ఉపేందర్, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, చందర్ నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# చేపలవలకు చిక్కిన కొండచిలువ



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), నవంబర్ 03, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణ ఊర చెరువు వద్ద చేపల వలకు పెద్ద కొండచిలువ చిక్కింది. చెరువు వద్ద మత్స్యకారులు చేపలు తరలిపోకుండా కొద్ది రోజుల క్రితం పెద్ద జాలివల ఏర్పాటు చేశారు. సోమవారం ఆ జాలి వల వద్ద చిక్కుకొని ఉన్న పెద్ద కొండచిలువను చూసిన స్థానికులు, రైతులు భయ పడ్డారు. ఈ సంఘటన సుల్తానాబాద్ పట్టణం లో కలకలం సృష్టించింది.

# ఎం.ఎల్.హెచ్.పీలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ సమీక్షా సమావేశం

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సూచనలు సమయపాలన పాటించాలన్న ఆదేశం



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 3 అక్షరం న్యూస్**

జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (%మీూవ్రూం%)తో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంపై విస్తృతంగా చర్చించారు. డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, ఎం.ఎల్.హెచ్.పీలు తమ విధుల్లో జాబ్ చార్ట్‌లో ఉన్న అంశాలను కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు. ఎన్‌సీడీ (%చీజణ%) సర్వేలను సమయానికి పూర్తి చేసి వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. మధుమేహం, రక్తపోటు ఉన్న రోగులకు మందులు క్రమం తప్పకుండా అందించాలన్నారు. జ్వర బాధితులను నిర్లక్ష్యం చేయకుండా డెంగ్యూ, మలేరియా ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. గర్భిణీ స్త్రీలను ప్రారంభ దశలోనే రిజిస్టర్ చేసి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు తెమడ ఉండడం వంటి లక్షణాలు ఉన్నవారిని స్పూటం పరీక్షలకు పంపించాలని సూచించారు. విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పీలు పాల్గొన్నారు.

# బీసీ జాక్, 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 3/అక్షరం న్యూస్ :-**

బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్డ్ చేర్పు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా స్థానిక ఎంఆర్ఓ కి వినతి పత్రం బీసీ జాక్ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ప్రతినిధులు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరపున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు మరియు నాలుగు ద్వారా మార్చి 2025లో విద్యా,ఉద్యోగ ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులో గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో పాటుగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి మరియు వాడికి సంబంధించిన నిధులు కూడా కేటాయించాలని కోరారు. నామినేట్ పోస్టుల్లో, కమిషన్లు,బోర్డులో మరియు సలహా మండలాల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఇది సామాజిక న్యాయం, సమాన అవకాశాలకు ,తగు ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కంచ వెంకన్న ,శీలం సత్యనారాయణ , సామల వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస్ సామల రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), నవంబర్ 03, అక్షరం న్యూస్.**

బీసీ, ఎస్సీ, ఎస్టీ జే.ఏ.సీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసీల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లి జయకర్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు కరవైన పల్లె వెలుగు!



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 3(అక్షరం న్యూస్)**

గంగారం కొత్త గూడ మండలం లోని గ్రామీణ ప్రజలకు కరవైన ప్రజా రవాణా సౌకర్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె వెలుగు సేవలు గంగారం కొత గూడమండలాలకు వ్యాప్తంగా గ్రామీణ ప్రజలకు కరవైంది మొంథా తూఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలాల లోని పలు వంతెనలు రహదారులు దెబ్బ తిన్నాయిద దీంతో ఆర్టీసీ బస్సు సర్వీసులనునిలిపి వేశారు రవాణా ఇబ్బందులు గమనించి సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలి

## –జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా ప్రమాణాల పెంపుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్–03 అక్షరం న్యూస్**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలలో కనీసం 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా ప్రమాణాల పెంపు పై సుల్తానాబాద్ ,ముత్తారం, జూలపల్లి , ధర్మారం ఎలిగేడు, కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 90% విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక తరగతులలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు కనీసం అర గంట సమయం తెలుగు, ఇంగ్లీషు పట్టణం స్కిల్స్ పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు చదవడం అలవాటు అయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ఎలా చదవాలి అనే అంశాన్ని పిల్లలకు వివరించాలని, పాఠశాలల్లో గోడల పై ప్రతిరోజు ఒక కొత్త పదం రాసి పిల్లలకు నేర్పుతూ వారి వొకాబులరీ పెంచాలని అన్నారు. పిల్లలు కనీస విద్యా ప్రమాణాల పెంపు పట్ల పాఠశాలలు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. లెక్కలకు సంబంధించి పిల్లలకు మల్టిప్లికేషన్, డివిజన్ రావడం లేదని , దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించి పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పాలని అన్నారు. ప్రతి పాఠశాల రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించుకుంటూ వాటి పురోగతిని రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల హెడ్ మాస్టర్ లు ,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




సైబర్ నేరాల కట్టడికి టెలికం కంపెనీ లు ముందుకొస్తున్నాయి. తమ నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మోసాలు, కుంభకోణాలను కట్టడి చేసేందుకు రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాతో కలిసి పని చేసేందుకు ఎయిర్‌టెల్ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఈ రెండు కంపెనీలకు ఒక ప్రతిపాదన చేసినట్టు టెలికం శాఖ (డాట్), ట్రాయ్‌కు తెలిపింది. సైబర్ కేటుగాళ్ల చేతుల్లో మోసపోతున్న వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇందుకోసం అందరం కలిసి పని చేద్దామని రెండు కంపెనీలకు విడి విడిగా లేఖలు రాసింది. గత ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే సైబర్ కేటుగాళ్లు వివిద రకాల మోసాలతో అమాయక వినియోగదారుల నుంచి రూ.11,000 కోట్లకుపైగా కొల్లగొట్టడంతో దేశవ్యాప్తంగా పోలీసుల వద్ద 17 లక్షలకుపైగా కేసులు నమోదైన విసయాన్ని ఎయిర్‌టెల్ ఆ లేఖలో గుర్తు చేసింది.తెలివి మీరిన మోసగాళ్లు.. డిజిటల్ పేమెంట్స్ పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. టెక్నాలజీ కూడా ఇందుకు కలిసి వస్తోంది. టెలికం ఖాతాదారుల ఇమెయిల్స్, మొబైల్ నంబర్లు సేకరించి ఫిషింగ్, స్పామ్‌ల ద్వారా వారి బ్యాంకు ఖాతాలు కొల్లగొడుతున్నారు. ఇంకొందరు నకిలీ లోన్ ఆఫ ర్లు, మోసపూరిత పేమెంట్స్ పేరుతో టోపీ పెడుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) కూడా వీరికి తోడవడంతో అచ్చం ఖాతాదారుల వాయిసను అనుకరిస్తూ బంధుమిత్రులతో మాట్లాడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో ఎయిర్‌టెల్ ఇటీవల తన ఫ్రాడ్ డిటెక్షన్ సొల్యూషన్స్‌ను పటిష్టం చేసింది. ఓటీటీ యాప్స్, వాట్సప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా వచ్చే అనేక నకిలీ వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది.

అయితే సైబర్ నేరగాళ్లు రోజు రోజుకీ అధునాతన టెక్నాలజీతో రెచ్చిపోతున్నందున టెల్కోలన్నీ కలిసికట్టుగా వారి ఆటకట్టించడం మేలని ఎయిర్‌టెల్ తన లేఖలో పేర్కొంది.

## భారత్ కంటే వెనకబడ్డ జపాన్.. అసలు ఆ దేశంలో ఏం జరుగుతోందో తెలిస్తే..



భారత్ జపాన్‌ను అధిగమించింది. నామినల్ జీడీపీ పరంగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా అవతరించింది. ఇది భారతీయులందరూ సంతోషించదగ్గ విషయం. అయితే, ఈ అంశానికి మరో కోణం కూడా ఉందని వెల్త్ అడ్వైజర్ హర్షల్ భట్టే లింక్డ్ఇన్‌లో రాసుకొచ్చారు. వ్యవస్థాగత లోపాలు జపాన్ వెనుకబాటుకు ప్రధాన కారణమని అన్నారు.2010లో జపాన్ ఆర్థిక వ్యవస్థ విలువ 6 ట్రిలియన్ డాలర్లుగా ఉండేది. కానీ నేడు అది కేవలం 4.2 ట్రిలియన్ డాలర్లకు కుంచించుకుపోయింది. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో రెండింతలై 4 ట్రిలియన్ మార్కు దాటింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించింది.అంతర్జాతీయ ద్రవ్య నిధి లెక్కల ప్రకారం, ఈ ఏడాది భారత వృద్ధి రేటు 6.2 శాతం నుంచి 6.5 శాతం వరకూ ఉండే అవకాశం ఉంది. వినియోగంలో వృద్ధి, మౌలిక వసతులపై పెట్టుబడులు పెరగడం వంటివి ఆర్థికాభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. అంతర్జాతీయ పెట్టుబడుల రాక పెరుగుతుండటంతో పాటు తలసరి ఆదాయం కూడా గత పదేళ్లల్లో రెట్టింపైంది.అయితే, భారత్ పూర్తిస్థాయిలో తన సామర్థ్యాలను వినియోగించుకోవట్లేదని భట్టే అభిప్రాయపడ్డారు. గతంలో జపాన్, చైనా వలెనే వరుసగా భారత్ కొన్ని సంవత్సరాల పాటు 8 శాతానికి పైగా వార్షిక వృద్ధి రేటు సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్‌లో ప్రస్తుతం మౌలిక వసతులపై పెట్టుబడి 24 శాతంగా ఉందని, ఇది 32 శాతానికి పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.గొప్ప వృద్ధి రేటు సాధించాలంటే మౌలిక వసతులపై పెట్టుబడులు భారీగా పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అప్పుడే, దేశ ప్రజలను పేదరికం నుంచే బయటపడేయడం సాధ్యమవుతుందని అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇక జపాన్ వెనకబడటానికి ప్రధాన కారణం వృద్ధుల జనాభా పెరగడమేనని భట్టే తెలిపారు. జపాన్ జనాభాలో 65 ఏళ్లకు పైబడిన వారి వాటా 30 శాతం. దీంతో, అక్కడ కార్మికుల కొరత ఎక్కువైంది. వినియోగం, ఉత్పాదకత తగ్గాయి. వృద్ధులకు పెన్షన్లు, వైద్య ఖర్చులు భారంగా మారాయి. అంతిమంగా ఈ వ్యవస్థాగత లోపాలు జపాన్‌కు గుదిబండగా మారాయి. భారత్ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ దేశ ప్రజల సగటు వయసు 29.5 సంవత్సరాలు. దీంతో, యువత భారత ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే , యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో దేశానికి ఉపయోగపడాలంటే విద్య, ఉద్యోగాల కల్పన, కొత్త నైపుణ్యాల్లో శిక్షణ అవసరమని భట్టే అభిప్రాయపడ్డారు. ఇవి లేని పక్షంలో యువ శక్తి నిరుపయోగంగా మారుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కొంత అభివృద్ధి జరుగుతున్నా చేయాల్సింది ఇంకెంతో ఉందని భట్టే ముగించారు.




## లాభాలతో ప్రారంభం.. 450 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్




యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది.యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది. ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సోమవారం దేశీయ సూచీలు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లతో పాటు సెన్సెక్స్, నిఫ్టీ కూడా లాభాలతో ముగిశాయి. (%దీబంఱఅవంం చీవమ్ం). గత శుక్రవారం ముగింపు (81, 721)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా లాభపడి 82, 492 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు 455 పాయింట్ల లాభంతో 82, 176 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 148 పాయింట్ల లాభంతో 25, 001 వద్ద రోజును ముగించింది. 25 వేల మార్క్‌కు పైన ముగిసింది. సెన్సెక్స్‌లో హడ్కో, దివీస్ ల్యాబ్స్, సోలార్ ఇండస్ట్రీస్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఎటర్నల్, దాల్మియా భారత్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 173 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.08గా ఉంది.




## ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..

టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్‌లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కళ్ల ఆరోగ్యానికి..రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే బీటా కెరోటీన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. లుటీన్ అనే మరో యాంటీ ఆక్సిడెంట్ కూడా ఈ కాయల్లో అధికంగానే ఉంటుంది. విటమిన్ ఎ, లుటీన్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. రామ ములక్కాయల్లో ఉండే నారింజైన్, నారింజెనిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. ఇవి కళ్ల వాపులను తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి..రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్‌ను అధిక మొత్తంలో పొందాలంటే ఈ కాయలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. పచ్చి వాటికన్నా ఉడకబెట్టిన కాయల్లోనే మనకు లైకోపీన్ అధిక మొత్తంలో లభిస్తుంది. లైకోపీన్ వల్ల గుండె కండరాల వాపులు రాకుండా అడ్డుకోవచ్చు. రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ కాయల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రామ ములక్కాయల్లో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు సులభంగా తగ్గుతారు.ఎముకల ఆరోగ్యానికి.. రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లైకోపీన్ వల్ల మహిళల్లో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో



ఉండే క్యాల్షియం, విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చర్మం లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు ఈ కాయలను మెత్తని పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఫేస్ ప్యాక్ చేసుకుంటే అందులో కాస్త తేనె కలపాలి. అదే జుట్టుకు వాడితే ఆ పేస్ట్‌లో కాస్త పెరుగు కలిపి వాడాలి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు, జుట్టు రాలడం తగ్గుతాయి. ఇలా రామ ములక్కాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజుకు ఒక యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందే..



రోజూ ఒక యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. అయితే ఈ నానుడి పూర్వకాలం నుంచి ఉన్నదే. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఏమీ లేనప్పటికీ మనకు ప్రకృతిలో అందుబాటులో ఉన్న అత్యంత పోషక విలువలు కలిగిన పండ్లలో యాపిల్ ఒకటి. ఇందులో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. అందుకనే ఈ పండును రోజూ తినాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రోజుకో యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందేనని సోషకాహార నిపుణులు చెబుతున్నారు. అది ఎందుకనే విషయంపై కూడా వారు సమాధానాలు చెబుతున్నారు. అవేమిటంటే..జీర్ణ సమస్యలకు.. నేటి తరుణంలో చాలా మంది మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఈ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. మలబద్ధకం సమస్య నుంచి ఎలా బయట పడాలా అని ఆలోచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది అవయవాల ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. మలబద్ధకాన్ని నివారించకపోతే దీర్ఘకాలంలో ఇది పైల్స్‌గా మారుతుంది. అప్పుడు సమస్య మరింత ఎక్కువవుతుంది. అయితే ఈ సమస్యకు పూర్తిగా చెక్ పెట్టేందుకు యాపిల్ పండు పనిచేస్తుంది. దీన్ని రోజూ తింటే మలబద్ధకం తగ్గడమే కాదు, జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ సమస్య బాధించదు. అజీర్తి తగ్గుతుంది. చాలా మంది ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు కనుక వీటికి మెడిసిన్లను వాడే బదులు రోజుకు ఒక యాపిల్ పండును తింటే ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుకనే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వారు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి.. ఇక జీర్ణ వ్యవస్థల తరువాత అసలు సమస్య గుండెకు సంబంధించింది. ప్రస్తుతం చాలా మంది గుండె పోటు బారిన పడుతున్నారు. గతంలో పెద్దలకు మాత్రమే ఇది వచ్చేది. కానీ ఇప్పుడు చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటుతో మరణిస్తున్నారు. అయితే ఇలా కాకుండా ఉండాలంటే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్‌ను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ అదుపులోకి వస్తుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే గుండె ఆరోగ్యంగా ఉండాంటే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వారు సూచిస్తున్నారు.అధిక బరువుకు.. ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. బరువు తగ్గడం అన్నది చాలా కష్టంగా మారుతోంది. అయితే రోజుకో యాపిల్‌ను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోజుకో యాపిల్‌ను తింటే టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుందని, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేస్తాయని, మెదడు ఆరోగ్యంగా ఉంటుందని అంటున్నారు. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా యాపిల్ పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఎముకలు దృఢంగా మారుతాయి. ఇలా ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వైద్యులు సూచిస్తున్నారు.

# 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీ కు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాల (మోడల్ స్కూల్), కేజీబీవి లలో ఖాళీ సీట్ల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-03 అక్షరం న్యూస్


జిల్లాలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో(మోడల్ స్కూల్) 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీ కు దరఖాస్తు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో(మోడల్ స్కూల్) 6 నుంచి 12వ తరగతి వరకు చాలా సీట్లు 10% వరకు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు సీట్ల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోమట్లగూడెంలో నిరుపేదలకు ఇంధీరమ్మ ఇండ్లు కరువు

**పట్టించుకోని జిల్లా మండల అధికారులు**







మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ (అక్షరం న్యూస్) గంగారం మండలం లోని కోమట్లగూడెం (గామంలో నిరుపేదలకు ఏ (పభుత్వం వచ్చిన నిరుపేదలకు (పభుత్వ నిధులు మాత్రం రావడం లేదు ఇండ్లు లేక ఎండకు ఎండి వానకు తడుసుకుంట్టు జీవితం గడువు తున్నాను వీరికి ఇంత వరకు ఇంధిరమ్మ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేధని (గామస్తులు అవేదన వ్యక్తంచేశారు దీనిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని (గామపజలు కోరు

# గుడిపల్లి గ్రామంలో సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సోమవారం గుడిపల్లి గ్రామంలోని కోరండ్ల రాజిరెడ్డి నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ వ్రతంలో భక్తి భావంతో పాల్గొని, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆశీర్వాదాలను పొందారు. గ్రామ ప్రజలతో సపరిచయమై, కుటుంబ సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన ఈ వ్రత కార్యక్రమం గ్రామంలో భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది.

# పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ ఆకస్మిక తనిఖీ

**శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్ హాస్పిటల్‌లో రికార్డులు, వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై సమీక్ష**



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 3 అక్షరం న్యూస్,

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సోమవారం పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ఆమె ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రికార్డులు, టారిఫ్ లిస్ట్ ప్రదర్శన, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, “ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ గడువు ముగిసే మూడు నెలల ముందుగానే రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. గడువు ముగిసిన తరువాత దరఖాస్తు చేసినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయి,” అని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఎటువంటి ఆసుపత్రులు లేదా క్లినిక్స్‌ను నడపవద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.ఆరోగ్య సేవల నాణ్యతను కాపాడడం ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకుల బాధ్యత అని గుర్తుచేస్తూ, “రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని వైద్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలి,” అని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి శివంగారి వెంకటేశ్వర్లు, ఎం.పి.హెచ్.ఈ.ఓ. తీట్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి విద్యా సంస్థకు గ్యాస్ కనెక్షన్ అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-03 అక్షరం న్యూస్

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థకు అవసరం మేరకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పేదలందరికీ గ్యాస్ కనెక్షన్ వచ్చేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులకు 300 రూపాయల సబ్సిడీ బ్యాంకు ఖాతాలలో ప్రతి సిలిండర్ కొనుగోలు పై జమ చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లాలో నూతనంగా 23 వేల రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, వాటిలో ఎవరికైనా గ్యాస్ కనెక్షన్ లేని పక్షంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా లోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వారీగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో గ్యాస్ కనెక్షన్ లేని వాటిని గుర్తించి, అక్కడ ఉన్న గ్యాస్ ఏజెన్సీల ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, విద్యా సంస్థలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ల సరఫరాకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో కలెక్టరేట్ నుంచి చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం క్రింద స్కూల్ పేరు మీద అవసరమైన మేరకు గ్యాస్ కనెక్షన్ లను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 25 నాటికి జిల్లాలో ఏ విద్యా సంస్థలో కూడా కట్టెల పొయ్యి పైనా వంట చేయడానికి ఆస్కారం ఉండకుండా గ్యాస్ కనెక్షన్, అవసరమైన మేరకు పెద్ద గ్యాస్ స్టవ్ పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి గర్జించింది... ఎట్టకేలకు దక్కిన వరల్డ్ కప్



**ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ విజయం సాధించడంతో గోదావరిఖనిలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు ...!**

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

నిన్న ముంబైలో జరిగిన ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్%-%2025 ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.సంధ్యారాణి విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ భారత జట్టు విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం “జై హింద్”, “భారత్ మాతా కి జై”, “టీమ్ ఇండియా జిందాబాద్” నినాదాలతో మార్మోగింది.సంధ్యారాణి మాట్లాడుతూ ..... భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికి గర్వకారణం. ఈ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదు, ప్రతి మహిళలో ఉన్న ప్రతిభకు ప్రతీక అన్నారు.సాహసంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా మహిళలు అగ్రస్థానంలో నిలవగలరని ఈ విజయం నిరూపించింది అన్నారు....వారు విద్యార్థులకు సందేశమిస్తూ మహిళా సాధికారతకు క్రీడలు గొప్ప వేదికగా ఉంటాయని, యువతీ యువకులు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని పిలుపునిస్తూ విద్యారులకు స్వీట్స్ పంపిణీ చేసారు..ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,జక్కుల పద్మ, జక్కని బాల కిషన్ , శిలారపు కళ్యాణ్ ,ఉమర్,మంత్రి సురేష్ మరియు కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, అభిమానులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య భారత జట్టు విజయాన్ని హర్షధ్వానాలతో స్వాగతించారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం







జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి సాయి సేవా సమితిలో సోమవారం గోదావరిఖని లయన్స్ క్లబ్ వాసవి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు 163 మంది హాజరవగా రేకుర్తి వైద్య సిబ్బంది డా ప్రభాకర్ పరీక్షలు జరిపారు. 76మందికి ఆపరేషన్ అవసరమవగా అందులో 18మందికి అధిక రక్తపోటు ఉంది. 58 మందిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అభయాంజనేయ స్వామి %ద% శ్రీ వాసవీమాత ఆలయం సముదాయం అధ్యక్షులు కొమురవెల్లి లింగమూర్తి , అతిథులుగా జోనల్ చైర్మన్ లయన్ నార్ల ప్రసాద్, సాయి సేవా సమితి అధ్యక్షులు పెండ్యాల విశ్వనాథ్, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్ మాట్లాడుతూ ఇంత మందికి మెరుగైన కంటి చూపును రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో మా క్లబ్ ద్వారా అందించడం ఆనందంగా ఉందని అలాగే వచ్చిన వారందరికి కూడా ఉచిత భోజనం ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్స్ కొమురవెల్లి సుధాకర్, కట్కూరి శ్రావణ్, నటరాజ శేఖర్, గుంత వినోద్, కోడాటి ప్రవీణ్, కంటి వైద్య శిబిరాల చైర్మన్ సంధినేనిగోపాల్ రావు, మామిడిపెల్లి శ్రీధర్, మహేందర్ రెడ్డి, రాహుల్, రోహిత్, రవితేజ మరియు సాయి సేవా సమితి సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.





## పాక్స్ మేడిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మనాలి ఠాకూర్ ప్రారంభించారు.





అంతర్గాం మండల కేంద్రంలోని విస్సంపేట గ్రామంలో పాక్స్ మేడిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం రామగుండం శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు గురించి వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగేలా అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో పోషిస్తున్న పాత్రను ప్రశంసిస్తూ, మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు భీమా, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని, రైతు సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో ఉందని అన్నారు. కార్యక్రమంలో అంతర్గాం మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు మరియు సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## అధ్వాన్నంగా మారిన వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు...

- రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు, రోడ్డు పై బురద నీరు.
- రాత్రి పూట వెలగని లైట్లు.
- పట్టించుకోని అర్జీ వన్ యాజమాన్యం.
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉందని, రోడ్డు పై బురద నీరు, రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయని, అదేవిధంగా లైట్ లు ఉన్నా రాత్రి పూట వెలగడం లేదని వెంటనే ఇట్టి రోడ్డు శుభ్రంగా ఉండె విధంగా అర్జీ వన్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ రోడ్డు పై గోదావరిఖని కి వెళ్ళేందుకు సమీప ప్రాంతాల ప్రజలు, వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు పై యైటింక్లైయిన్ కాలనీ కి వెళ్ళే ప్రధాన నీటి పైపులు లీకేజీ కారణంగా నీరు వృధాగా పోవడం వల్ల రోడ్డు అంతా బురద నీరు గా మారి అధ్వాన్నంగా ఉందని దీని వల్ల వాహన దారులు జారీ పడె ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే యాజమాన్యం రోడ్డు పై నీటి లీకేజీ ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



అదేవిధంగా ఇట్టి రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయని వాటిని తోలగించక పోవడం వల్ల దుర్వాసన తో ఈ దారి వెంట వెళ్ళే వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే యాజమాన్యం రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, అదేవిధంగా లైట్ లు ఉన్నా రాత్రి పూట వెలగడం లేదని, వెంటనే ఇట్టి రోడ్డు పై లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి
- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి
- మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 03 అక్షరం న్యూస్

చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు.

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.

చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరిలి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు.

చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.

టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు.

చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.

రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి రాబోయే శనివారం నాటికి చేప పిల్లల సరఫరా దారులను గుర్తించి నిర్దిష్ట గడువులోగా నీటి వనరులలో చేప పిల్లల విడుదలకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో: రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవా లని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటిం చారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.

### మనశంకర వరప్రసాద్ బిజీ

సంక్రాంతి బరిలో 'మన శంకరవరప్రసాద్‌గారు'గా సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే చాలా పార్ట్ పూర్తయ్యింది. పాటలు కూడా మంచి రెస్పాన్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఆయన టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమాని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆదివారం నుంచి హైదరాబాద్‌లో ÷-లకైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రారంభించు కుంది. చిరుతో పాటు ÷టైర్స్ బృందంపై తెరకెక్కిస్తున్న ఈ భారీ పోరాట ఘట్టానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ ÷-లకైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాలో హీరో వెంకటేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609